షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 28 జనవర 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

## రాజ్యాంగాన్ని మార్చాడానికి
# మోదీ ప్రయత్నం

- బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ
- "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీతో కలిసి మనం ఈ పోరాటం చేస్తున్నాం
- ఇది ఎన్నికల ర్యాలీ కాదు.. ఇది ఒక యుద్ధం
- ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు
- రాహుల్ గాంధీ ఈ విషయాన్ని ముందుగానే గుర్తించి రాజ్యాంగ పరిరక్షణకు పోరాడుతున్నారు



ఇండోర్

మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీ తో కలిసి మనం ఈ పోరాటం చేస్తున్నాం. ఇది ఎన్నికల ర్యాలీ కాదు? ఇది ఒక యుద్ధం. ఈ యుద్ధం రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడేవారికి, రాజ్యాంగాన్ని మార్చాలనుకునేవారికి మధ్య జరుగుతోంది. ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. రాహుల్ గాంధీ ఈ విషయాన్ని ముందుగానే గుర్తించి రాజ్యాంగ పరిరక్షణకు పోరాడుతున్నారు. గజనీ మహమ్మద్ హిందుస్తాన్ ను దోచుకోవడానికి ప్రయత్నించినట్లు, రాజ్యాంగాన్ని మార్చాలని మోదీ ప్రయత్నిస్తున్నారు.కానీ ఆయన ప్రయత్నం ఫలించడంలేదు.జ ఎందుకంటే ఆనాడు బ్రిటిషర్ల నుంచి మహాత్మా గాంధీ దేశాన్ని రక్షించినట్లు. భారతీయ జనతాపార్టీ పేరుతో చలామణి అవుతున్న బ్రిటిష్ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు రాహుల్ గాంధీ నిలబడ్డారు. ఈ పయుద్ధంలో మనమంతా రాహుల్ గాంధీతో కలసి నడవాలి. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు మనమంతా కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. - మిగతా3లో



## వాటి జోలికి వస్తే..
# జాగ్రత్త

- మీ పథకాలకు ఏ పేరైనా పెట్టుకోండి..
- కేంద్ర సంక్షేమ పథకాల పేర్లను మార్చితే ఊరుకునేది లేదు
- ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా కేంద్రమే నేరుగా ప్రజలకే అందిస్తుంది
- సంక్షేమ పథకాల అమలు విషయంలో పేదలకు ఎట్టి పరిస్థితిల్లోనూ తాము అన్యాయం చేయబోమని స్పష్టం
- 6 గ్యారంటీలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు
- కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్

కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర సంక్షేమ పథకాల పేర్లను మార్చితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా కేంద్రమే - మిగతా3లో

## ఈ సిపాయిలు తీసుకొచ్చిన పెట్టుబడులను చూసి..
# మనకు అజీర్తి అయిందట

- నీవు పెట్టబడులు తెస్తే అందరికంటే ఎక్కువగా సంతోషపడుతాం
- రూ. లక్షా 78 వేల కోట్లు అని బిల్డప్ ఇచ్చుడు కాదు.. 2024లో ఇట్లనే చెప్పారు..
- రేవంత్ ఏడాది పాలనలో 12 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదు : కేటీఆర్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్

ఈ సిపాయిలు తీసుకొచ్చిన పెట్టుబడులను చూసి మనకు అజీర్తి అయిందట.. మనం ఈనో తాగాలట అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెసోళ్లు పెట్టిన హోర్డింగ్‌లను చూసి ఏడ్వాలో.. నవ్వాలో అర్థం కావడం లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం కేటీఆర్ ప్రసంగించారు. రేవంత్ రెడ్డి నువ్వు తెలంగాణ ఉద్యమంలో - మిగతా3లో



## ప్రధాని మోదీకి పేద ప్రజల కంటే 'వారే' ముఖ్యం

- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- అదానీ, అంబానీ లాంటి వాళ్లకు దేశ సంపదను దోచి పెడుతోన్నారు
- రాజ్యాంగం లేకుంటే దేశంలో ఎవరు మిగలరు
- రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను మోదీ ప్రభుత్వం అవమానిస్తోంది

## అనుమతి లేకుండా మోరం మట్టి తవ్వుతున్న
# జెసిబిని,మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్‌లు సీజ్

**ఎల్లారెడ్డి పేట తహసీల్దార్ రామచంద్రం**

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 27** ఎల్లారెడ్డి పేట మండలంలోని రాచర్ల బోప్పాపూర్ గ్రామంలోని రాచర్ల కోట ఏనుగు దిడ్డి సమీపం చిట్టేల గడ్డ వద్ద ఎలాంటి మైనింగ్ రెవిన్యూ అధికారుల అనుమతి లేకుండా బోప్పాపూర్ గ్రామానికి చెందిన కొందరు జెసిబి, ట్రాక్టర్ యజమానులు,డ్రైవర్లు అక్రమంగా మోరం మట్టి ని త్రవ్వి ప్రయివేట్ వ్యక్తులకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్న సమాచారంతో రెవిన్యూ అధికారులు దాడులు చేసి అక్రమ త్రవ్వకాలు జరుపుతున్న జెసిబి ని, త్రవ్విన మట్టిని గృహ యజమానులు నూతన ఇండ్ల నిర్మాణాల బరంతులకు,ఇతర ప్రైవేటు గా అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్న ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎల్లారెడ్డి పేట తహసీల్దార్ బోయిని రామచంద్రం తెలిపారు. బోప్పాపూర్ గ్రామంలో నే కాకుండా మండలంలోని అనేక గ్రామాల్లో ప్రైవేట్,ప్రభుత్వ భూముల్లో మట్టి త్రవ్వకాలు, విక్రయాలు,మెరం త్రవ్వకాలు విక్రయాలు నిషేధం అని తహసీల్దార్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగిస్తూ గ్రామాల్లో పట్టాదారుల భూముల్లో అయినా,ప్రభుత్వ భూముల్లో అయిన మట్టి,మొరం కంకర,రాళ్ళు ,కంకర మైనింగ్ ,రెవిన్యూ అధికారుల అనుమతి లేకుండా తరలిస్తే సంబధిత జెసిబి,ట్రాక్టర్ యజమానులపై కేసులు నమోదు చేసి వాహనాలను తరలించి రెవిన్యూ,పోలీస్ స్టేషన్ లకు తరలించి అట్టి వాహనాలను సీజ్ చేస్తామని తహసీల్దార్ రామచంద్రం హెచ్చరించారు. గ్రామాల్లో అనేక ట్రాక్టర్ లు గత ప్రభుత్వ హయంలో ఉచితంగా పొందడం,అలా కాకుండా వ్యవసాయానికి మాత్రమే వినియోగిస్తామని ప్రభుత్వానికి టాక్స్ లు కట్టకుండా అనేక ట్రాక్టర్లు ఇసుక,మొరం,రాళ్ళు,కంకర తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి జెసిబి,ట్రాక్టర్ల యజమానులు డ్రైవరు సహజ వనరులను విధ్వంసం చేసి పర్యావరణానికి ముప్పు కలిగించుటకు అనుమతి లేకుండా సహజ వనరులైన రాళ్ళు,మోరం,కంకర,ఇసుకను దొంగ చాటుగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటే వాహనాలను సీజ్ చేయడమే కాకుండా యజమానులు, డ్రైవర్లు పై కేసులు నమోదు చేయడం తో పాటు భారీగా జరిమానాలు విధిస్తామని తహసీల్దార్ రామచంద్రం హెచ్చరించారు.









# వక్ఫ్ సవరణల బిల్లుకు జేపీసీ ఆమోదం

- ఎన్డీయే ప్రతిపాదించిన 14 సవరణలకు ఆమోదం
- విపక్షాలు సూచించిన మార్పులకు తిరస్కరణ
- "మొత్తం 44 సవరణలు చర్చకు వచ్చాయి
- సభ్యులందరిని సవరణలు సూచించాల్సిందిగా కోరాం
- 6 నెలలపాటు సమగ్ర చర్చ జరిపాం
- జేపీసీ కమిటీ చైర్మన్ జగదాంబికా పాల్ ఆ వివరాలు వెల్లడి



# బిజెపి అధ్యక్షుడిగా ఈటల రాజేందర్!

- ఈటెల రాజేందర్‌కు రాష్ట్ర బీజేపీ పగ్గాలు అప్పజెప్పాలని ఢిల్లీ పెద్దలు ఫిక్స్ అయ్యారంట..
- బీసీ ముఖ్యమంత్రి నినాదం కలిసి రాకపోయినా ఆ వర్గాన్ని ఓన్ చేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపిస్తుంది
- తాజాగా కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో ఈటల నియామకం దాదాపు కన్ఫామ్ అయినట్లే

హైదరాబాద్

తెలంగాణలో బీజేపీ బీసీ మంత్రాన్నే నమ్ముకుంది గత ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి నినాదం కలిసి రాకపోయినా ఆ వర్గాన్ని ఓన్ చేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపిస్తుంది. అందులో భాగంగా ఈటెల రాజేందర్‌కు రాష్ట్ర బీజేపీ పగ్గాలు అప్పజెప్పాలని ఢిల్లీ పెద్దలు ఫిక్స్ అయ్యారంట.. ప్రస్తుతం ప్రెసిడెంట్ పదవి కోసం పోటీ పడుతున్న వారితో పోలిస్తే ఈటల బెటర్ అని కాషాయ పెద్దలుభావిస్తున్నారంట. అధ్యక్షుడు కావడానికి ఆర్ఎస్ ఎస్ బ్యాక్ గ్రౌండ్ - మిగతా3లో



# ప్రధాని మోదీకి పేద ప్రజల కంటే ‘వారే’ ముఖ్యం



**భోపాల్, జనవరి 27:** ప్రధాని నరేంద్ర మోదీకి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యమని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అదానీ, అంబానీ లాంటి వాళ్లకు దేశ సంపదను దోచి పెడుతోన్నారంటూ ప్రధాని మోదీపై ఆయన మండిపడ్డారు. రాజ్యాంగం లేకుంటే దేశంలో ఎవరు మిగలరని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను మోదీ ప్రభుత్వం అవమానిస్తోందని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం బీఆర్ అంబేద్కర్ జన్మస్థలమైన మధ్యప్రదేశ్‌లోని మోవ్ వేదికగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ మాట్లాడారు.

ఈ సందర్భంగా మోదీ పాలనలో అంబేద్కర్‌కు జరుగుతోన్న అవమానాన్ని ఆయన వివరించారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా జరగనుంది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేతోపాటు వయనాడ్ ఎంపీ ప్రియాంక వాద్రా తదితర అగ్రనేతలు హాజరయ్యారు. అలాగే వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఆ పార్టీ ముఖ్య నేతలు సైతం ఈ ర్యాలీకి విచ్చేశారు. దాదాపు 2 లక్షల మంది పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ ర్యాలీ గురించి మధ్యప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడు జీతు పట్వారీ మాట్లాడుతూ.. ప్రజల హక్కులు.. మరి ముఖ్యంగా ‘భావ ప్రకటనా స్వేచ్ఛ’ను కాపాడటంతోపాటు రాజ్యాంగాన్ని రక్షించడమే లక్ష్యంగా చేసుకొని ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అంశాన్ని నిరంతరం ఆయన ప్రజల మధ్యకు తీసుకు వెళ్తారన్నారు. మరోవైపు స్వాతంత్ర్య సమరయోధులను అవమానించడం.. రాజ్యాంగాన్ని బలహీన పరుస్తోందంటూ బీజేపీపై కాంగ్రెస్ పార్టీ నేతలు తరచూ ఆరోపిస్తున్నారు. అలాగే రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను సైతం బీజేపీ నేతలు అవమానిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశాన్ని ప్రజల మధ్యకు బలంగా తీసుకు వెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ చర్యలు చేపట్టింది. అందులోభాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఆ క్రమంలో గ్రామాలు, మండలాలు, జిల్లాలు, రాష్ట్ర స్థాయిలో ర్యాలీలు, పాదయాత్రలు నిర్వహించి.. ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా చొచ్చుకు వెళ్లేలా ఆ పార్టీ అడుగులు వేస్తోంది. ఇంకోవైపు నిన్న అంటే.. జనవరి 26వ తేదీ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్.. బీఆర్ అంబేద్కర్ జన్మించిన మోవ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని పరోక్షంగా విమర్శించారు. కొంత మందికి బీఆర్ అంబేద్కర్ జన్మస్థలం మోవ్ పర్యాటక ప్రాంతమైందంటూ ఆయన వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఇక మోవ్‌లో రాహుల్ గాంధీ ప్రసంగించే ర్యాలీలో రాజకీయ ప్రసంగాలపై స్థానిక జిల్లా యంత్రాంగం ఆంక్షలు విధించింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండిపడుతోన్నాయి. ఇది అప్రజాస్వామికమని ఆ పార్టీ నేతలు అభివర్ణిస్తున్నారు.

# మహా కుంభమేళా సందర్భంగా గంగా నదిలో మునిగితే పేదరికం తొలగిపోతుందా?



**భోపాల్:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా సందర్భంగా బీజేపీ నేతలు పవిత్ర స్నానాలు ఆచరించడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్రంగా విమర్శించారు. వారు గంగా నదిలో మునిగితే దేశంలో పేదరికం తొలిగిపోతుందా? ఆకలితో ఉన్నవారి కడుపులు నిండుతాయా? అని ప్రశ్నించారు. సోమవారం మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో జరిగిన ‘జై బాపు, జై భీమ్, జై సంవిధన్’ సభలో మల్లికార్జున్ ఖర్గే మాట్లాడారు. ‘నేను ఎవరి విశ్వాసాన్ని ప్రశ్నించాలనుకోవడం లేదు. ఎవరైనా తప్పుగా భావిస్తే నేను క్షమాపణలు కోరుతున్నా. అయితే నాకు చెప్పండి. ఒక పిల్లవాడు ఆకలితో చనిపోతున్నప్పుడు, స్కూల్‌కు వెళ్లనప్పుడు, కార్మికులకు వారి బకాయిలు అందనప్పుడు, అటువంటి సమయంలో ఈ వ్యక్తులు (బీజేపీ నేతలు) వేల రూపాయలు ఖర్చు చేసి (గంగా నదిలో) మునగడానికి పోటీ పడుతున్నారు. ఫొటోల్లో బాగా కనిపించే వరకు వారి స్నానాలు కొనసాగుతాయి’ అని విమర్శించారు. కాగా, ఇలాంటి వ్యక్తులు దేశానికి మేలు చేయలేరని మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. ‘దేవుడిపై మాకు విశ్వాసం ఉంది. ప్రజలు ప్రతిరోజూ ఇంట్లో పూజలు చేస్తారు. అందరు మహిళలు పూజ తర్వాత తమ ఇళ్ల నుంచి బయటకు వస్తారు. ఎటువంటి సమస్య లేదు. కానీ మతం పేరుతో పేదలు దోపిడీకి గురవుతున్నారన్నది మా సమస్య’ అని అన్నారు. అయితే ఖర్గేకు ముందు మాట్లాడిన రాహుల్ గాంధీ కూడా బీజేపీపై మండిపడ్డారు. మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ, అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ ద్వేషంతో కోట్లాది మంది హిందువుల విశ్వాసంపై దాడి చేస్తున్నదని ఆరోపించారు. మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మరే ఇతర మత విశ్వాసం గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారా? అని తాను సవాల్ చేస్తున్నానని అన్నారు.


# రాజకీయాల్లోకి నిశాంత్




**పాట్నా :** బీహార్ రాజకీయాల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. నితీష్ కుమార్ తన కుమారుడు నిశాంత్ కుమార్‌ను రాజకీయాల్లోకి తీసుకురావాలని నిర్ణయించుకున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. హోలీ తర్వాత ఆయన అధికారికంగా రాజకీయాల్లోకి వస్తారని.. ఆ మేరకు ముహుర్తం నిర్ణయించినట్లు బీహార్ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోందినిశాంత్ కుమార్ రాజకీయాల్లోకి రావడాన్ని బీజేపీకి చెందిన మంత్రి ప్రేమ్ కుమార్ స్వాగతించారు. నిశాంత్ కుమార్ రాజకీయాల్లోకి వస్తే స్వాగతిస్తానని అన్నారు. ఇది ప్రజాస్వామ్యమని, రాజకీయాల్లోకి వచ్చే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. నిశాంత్ కుమార్ నవ యువకుడు.. ఆయన రాక బీహార్ అభివృద్ధికి ఊపునిస్తుందన్నారు. ఆయన రాజకీయ రంగ ప్రవేశాన్ని స్వాగతిస్తానని చెప్పారు. బీహార్ సీఎం నితీష్ కుమార్, ఆయన ధివంగత భార్య మంజు సింగ్‌ల ఏకైక కుమారుడు నిశాంత్ కుమార్. ఆయన వయసు 38 ఏళ్లు. ప్రస్తుతం ఆయన రాజకీయాలు, టీవీ డిబేట్లు, సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ వస్తున్నారు. బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఇంజినీరింగ్ డిగ్రీ చదివారు. జనవరి 8న, నిశాంత్ కుమార్ తన స్వస్థలమైన భక్తియార్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో తన తండ్రితో కలిసి కనిపించాడు. ఆ సమయంలో, ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మరోసారి ఏఆజ, తన తండ్రికి ఓటు వేయాలని కోరారు. తద్వారా రాష్ట్రంలో మళ్లీ తమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భక్తియార్‌పూర్‌లో జరిగిన కార్యక్రమం తర్వాత, నిశాంత్ కుమార్ రాజకీయాల్లోకి రావచ్చని జేడీయూ సీనియర్ నాయకుడు, బీహార్ మంత్రి శ్రవణ్ కుమార్ అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై నిశాంత్‌కుమార్‌కు పూర్తి అవగాహన ఉందని, ఆయన ప్రగతిశీల యువకుడని చెప్పారు. ఆయనలాంటి ఆలోచనలు ఉన్న యువత రాజకీయాల్లోకి రావాలని అన్నారు. అదే సమయంలో.. నిశాంత్ కుమార్‌ను రాజకీయాల్లోకి తీసుకురావాలని జేడీయు పార్టీ కార్యకర్తలు చాలా కాలం నుంచి కోరుతున్నారు. దీనికి ముందు, నిశాంత్ కుమార్ చివరిసారిగా 2015లో తన తండ్రి ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు. అప్పట్లో ఆయన రాజకీయాల్లోకి వచ్చే యోచన లేదని స్పష్టంచేశారు. తనకు రాజకీయాలపై ఆసక్తి లేదని, ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించాలని ఎంచుకున్నట్లు తెలిపాఅయితే ఇప్పుడు నిశాంత్ కుమార్ రాజకీయ అరంగేట్రానికి రంగం సిద్ధమయ్యిందన్న ఊహాగానాలు బీహార్ రాజకీయాల్లో జోరుగా సాగుతున్నాయి. వచ్చే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన చురుకైన పాత్ర పోషిస్తారని ప్రచారం జరుగుతోంది. నిశాంత్‌ను రాజకీయాల్లోకి తీసుకురావాలని నితీష్ కుమార్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై జేడీయు లేదా నితీష్ కుమార్ నుంచి దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. బీహార్ అసెంబ్లీకి ఈ ఏడాది అక్టోబర్ లేదా నవంబర్ నెలలో ఎన్నికలు జరగనున్నాయి. ఆ రాష్ట్రంలో మొత్తం 243 స్థానాలు ఉండగా.. మరోసారి అక్కడ అధికార పగ్గాలు సొంతం చేసుకోవాలని ఎన్డీయే ఉవ్విళ్లూరుతోంది.

## మహారాష్ట్రలో విజృంభిస్తున్న గుల్లెయిన్ బారే సిండ్రోమ్..!

# పుణేలో వందకుపైగా బాధితులు..!





గుల్లెయిన్ బారే సిండ్రోమ్‌తో మహారాష్ట్రలో తొలి మరణం నమోదైనట్లుగా తెలుస్తున్నది. సోలాపూర్‌లో ఓ వ్యక్తి మరణించగా.. మరణానికి జీబీఎస్ కారణంగా మరణించినట్లుగా ఆరోగ్యశాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రంలో సింద్రోమ్ బారినపడుతున్న రోగుల సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉన్నది. పుణేలోనే వంద మందికిపైగా రోగులున్నారు. మృతుడిని సోలాపూర్ నివాసిగా గుర్తించారు. సదరు వ్యక్తి కొద్దిరోజుల కిందట పుణేకు వచ్చాడని.. ఆ సమయంలోనే సింద్రోమ్ సోకినట్లుగా భావిస్తున్నారు.

**పుణేలో పెరుగుతున్న రోగులు..**

ఇమ్యునోలాజికల్ నరాల వ్యాధి గుల్లెయిన్ బారే సింద్రోమ్ వ్యాప్తి పుణేలో ఎక్కువగా కనిపిస్తున్నది. ఆదివారం నాటికి సంఖ్య వందకుపైగా దాటింది. పుణేలో జీబీఎస్ సోకిన వారి సంఖ్య 101కి పెరిగింది. ఇందులో 68 మంది పురుషులు, మరో 33 మంది మహిళలు ఉన్నారు. ఇందులో 16 మంది రోగుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వారికి వెంటిలేటర్ సహాయంతో చికిత్స అందిస్తున్నారు. పుణే మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన రాపిడ్ రెస్పాన్స్ టీం, ఆరోగ్యశాఖ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. ముఖ్యంగా పూణేలోని సింఘూడ్ రోడ్డులో గరిష్ఠ సంఖ్యలో రోగులను గుర్తించారు. ప్రస్తుతం ప్రత్యేకంగా నిఘా వేశారు. ఇప్పటివరకు, రాష్ట్రంలో 25,578 ఇళ్లను సర్వే చేశారు. ఇందులో 15,761 ఇండ్లు పుణే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వస్తాయి. మరో 3,719 నివాసాలు చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వస్తాయి. 6,098 ఇండ్లు రూరల్ ప్రాంతానికి వస్తాయి.

**జీబీఎస్ అంటే ఏంటీ?**

గుల్లెయిన్ బారే సింద్రోమ్.. జీబీఎస్ అనేది రోగనిరోధక నాడీ వ్యాధి. వ్యాధి సోకితే చేతులు, కాళ్లు అకస్మాత్తుగా తిమ్మిరి వస్తాయి. కండరాలు బలహీనంగా మారుతాయి. వ్యాధి లక్షణాల్లో బలహీనత.. విరేచనాలు ఉంటాయి. సాధారణంగా జీబీఎస్ సమస్య బాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్ రోగనిరోధక శక్తిని కూడా బలహీనంగా మారుస్తుంది. పిల్లలు, యువత ఎక్కువగా ఈ వ్యాధి బానిపడుతున్నారు. వ్యాధి బారినపడ్డ వారంతా కోలుకుంటుండడం విశేషం. తాగునీటిని శుభ్రంగా ఉంచుకోవాలని, మరిగించి చల్లార్చిన నీటినే తాగాలని ప్రభుత్వం ప్రజలకు సూచించింది. ఆహారం సైతం శుభ్రంగా ఉంచుకోవాలని.. కూరగాయాలను శుభ్రంగా కడుక్కోవాలని.. బాగా ఉడికించి తినాలని వైద్యశాఖ అధికారులు సూచించారు.

## వక్ఫ్ సవరణల బిల్లుకు జేపీసీ ఆమోదం




**న్యూఢిల్లీ:** వక్ఫ్ సవరణ బిల్లు పరిశీలనకు ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ పలు సవరణలతో బిల్లుకు సోమవారంనాడు ఆమోదం తెలిపింది. భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని ఎన్డీయే ప్రతిపాదించిన 14 సవరణలకు ఆమోదం లభించగా, విపక్షాలు సూచించిన మార్పులు తిరస్కరణకు గురయ్యారు. జేపీసీ సమావేశానంతరం కమిటీ చైర్మన్ జగదాంబికా పాల్ ఆ వివరాలను వెల్లడించారు. “మొత్తం 44 సవరణలు చర్చకు వచ్చాయి. సభ్యులందరిని సవరణలు సూచించాల్సిందిగా కోరాం. 6 నెలలపాటు సమగ్ర చర్చ జరిపాం. ఇదే మా చివరి సమావేశం. మెజారిటీ నిర్ణయం ప్రాతిపదికగా 14 సవరణలను కమిటీ ఆమోదించింది. విపక్షాలు సైతం సవరణలు సూచించాయి. ప్రతి సవరణను ఓటింగ్‌కు పెట్టాం. అయితే వారు సూచించిన సవరణలను సమర్ధిస్తూ 10 ఓట్లు, వ్యతిరేకిస్తూ 16 ఓట్లు వచ్చాయి” అని జగదాంబిక పాల్ తెలిపారు.

**విపక్షాలు అసంతృప్తి**

కాగా, కమిటీలో ఎన్డీయే సూచించిన మార్పులకు ఆమోదం లభించడం, తాము సూచించిన మార్పులు తిరస్కరణకు గురికావడంపై ప్రతిపక్ష ఎంపీలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్ జరగలేదని అన్నారు. తమ వాదనలు వినలేదని, నియంతృత్వ ధోరణిలో జగదాంబికా పాల్ వ్యవహరించారని టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ ఆరోపించారు. “మేము ఏదైతే ఊహించామో ఇవాళ అదే జరిగింది. మమ్మల్ని మాట్లాడేందుకు అనుమతించ లేదు. నిబంధలు, విధివిధానాలను పాటించలేదు. సవరణలపై క్లాజ్ బై క్లాజ్ చర్చించాలని మేము కోరినప్పటికీ మమ్మల్ని మాట్లాడనీయలేదు. ఇది ప్రజాస్వామ్యానికి దుర్దినం” అని బెనర్జీ అన్నారు. అయితే బెనర్జీ ఆరోపణలను పాల్ తోసిపుచ్చారు. మొత్తం ప్రక్రియ అంతా ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిందని, మెజారిటీ అభిప్రాయలను కమిటీ ఆమోదించిందని చెప్పారు. వక్ఫ్ చట్టం-1995లో పలు మార్పులు తీసుకు వస్తూ కేంద్రం గత ఆగస్టులో బిల్లు తీసుకువచ్చింది. అనంతరం బిల్లు పరిశీలనను 21 మంది సభ్యులతో కూడిన జేపీసీకి అప్పగించింది.

## పాలపుంతలా కంభమేళా..

## స్పేస్ స్టేషన్ నుంచి ఫోటో తీసిన ఆస్ట్రోనాట్



**న్యూఢిల్లీ:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ్‌లో పవిత్ర స్నానాలు చేసేందుకు కోట్లాది జనం వెళ్తున్నారు. ఆ త్రివేణి సంగమ ప్రదేశం ఇప్పుడు రాత్రిపూట దీపకాంతులతో వెలిగిపోతున్నది. కోట్లాది జనాల్ని ఆకర్షిస్తున్న ఆ కుంభమేళా.. ఆకాశం నుంచి కూడా అద్భుతంగా కనిపిస్తోంది. ఆ సనాతన సంప్రదాయ సమ్మేళనాన్ని.. నాసాకు చెందిన ఆస్ట్రోనాట్ తన కెమెరాలో బంధించారు. ఆస్ట్రోనాట్ డాన్ పెటిట్ కుంభమేళాకు చెందిన ఫోటోను రిలీజ్ చేశారు. రాత్రి పూట త్రివేణి సంగమ ప్రదేశం.. లైట్ల వెలుతురులో ఓ నక్షత్ర కూటమిలా కనిపిస్తున్నది. ఆస్ట్రోఫోటోగ్రఫీకి పెటిట్ చాలా ఫేమస్. గంగానది ఒడ్డున జరుగుతున్న కుంభమేళా ఫోటో ఇదే అని, ప్రపంచంలో ఒకే చోట హాజరైన అతిపెద్ద మానవ సమాహారం అని ఆ ఫోటోకు క్యాప్షన్ ఇచ్చాడతను. గంటకు 28 వేల కిలోమీటర్ల వేగంతో భ్రమిస్తున్న అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ఫోటోను తీశారు. హైపవర్డ్ కెమెరాల ద్వారా ఈ అద్భుతాన్ని బంధించారు. ఆ ఫోటోపై ఇంటర్నెట్ యూజర్లు కూడా స్పందిస్తున్నారు. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయంటూ కామెంట్ చేస్తున్నారు.

## ప్రయాగ్ రాజ్ నీటితో ఇంట్లో చేయవచ్చా

**అలహాబాద్ :** ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్సవాల్లో మహా కుంభమేళా ఒకటి. నేటి నుంచి మహా కుంభమేళా ప్రారంభం అయ్యింది. ఫిబ్రవరి 26 వరకు ఈ మహా కుంభమేళా జరగనుంది. దీన్ని ఘనంగా ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లోనిర్వహిస్తున్నారు. ఈ మహా కుంభమేళాకి లక్షలాది భక్తులు వెళ్తుంటారు. పవిత్ర నదులు అయిన గంగా, యమునా, సరస్వతి మూడు నదుల సంగమంలో స్నానం చేయడానికి భక్తులు ఎక్కువగా వస్తుంటారు. మొత్తం నాలుగు ప్రదేశాల్లో ఈ మహా కుంభమేళాజరుగుతుంది. అలహాబాద్ ప్రయాగ్‌రాజ్ , హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్‌ల జరుగుతుంది. ఎంతో అంగరంగ వైభవంగా జరిగే ఈ మహా కుంభమేళాను 12 ఏళ్లకు ఒకసారి నిర్వహిస్తారు. వివిధ దేశాల నుంచి కూడా ఈ కుంభమేళాకు భక్తులు వెళ్తుంటారు. అయితే కొందరికి ఈ కుంభమేళాకు వెళ్లడానికి వీలు కుదరదు. వ్యక్తిగత సమస్యలు, దూరం వంటి కారణాల వల్ల చాలా మంది కుంభమేళాలో స్నానం చేయలేరు. దీంతో పుణ్యం రాదేమో అని బాధపడుతుంటారు. అయితే మీరు మహా కుంభమేళాకు వెళ్లకపోయిన కూడా స్నానం చేసే ప్రతిఫలం పొందాలంటే మాత్రం కొన్ని నియమాలు పాటించాలని పండితులు చెబుతున్నారు. మహా కుంభమేళాకు వెళ్లడానికి అందరికి కూడా వీలుపడదు. అలాంటి వారు ఎవరైతే వెళ్తారో వారిని నీరు తీసుకురమ్మని చెప్పండి. వారు తీసుకొచ్చిన నీటిలో మీరు కాస్త నీరు కలిపి ఆ నీటితో స్నానం చేయండి. కనీసం చుక్క నీరు అయిన కూడా మీకు పుణ్యం లభిస్తుందని పండితులు చెబుతున్నారు. మీరు తెలిసిన వారు కూడా ఎవరూ కుంభమేళాకు వెళ్లడం లేదు అనుకుంటే.. కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఇక్కడి నీరు, ప్రసాదాలు పంపుతాయి. వాటిలో మీరు మీ డిటైల్స్ అన్ని కూడా నమోదు చేసుకుంటే మీకు తప్పకుండా అన్ని వస్తాయి. ఇలా చేయడం వల్ల కూడా మీకు పుణ్యం లభిస్తుందని పండితులు చెబుతున్నారు. ఈ పవిత్ర స్నానం చేయడానికి ఎందరో భక్తులు భారీ సంఖ్యలో తరలి వెళ్తుంటారు. 12 ఏళ్లకు ఒకసారి జరిగే ఈ మహా కుంభమేళాకి తప్పకుండా వెళ్లాలని చాలా మంది ప్లాన్ చేసుకుంటారు. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమంలో ఎక్కువగా పవిత్ర స్నానాలు చేస్తారు. ఇక్కడ స్నానం చేయడం వల్ల పాపాలు అన్ని కూడా తొలగిపోతాయని నమ్ముతారు. అయితే ఈ త్రివేణి సంగమం నుంచి నీరు ఇంటికి తీసుకొచ్చి చల్లితే ఇంట్లో ఉన్న గ్రహ, వాస్తు దోషాలు తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు. త్రివేణి ఘాట్ నుంచి తీసుకొచ్చిన నీటిని స్నానం చేసే వాటర్‌లో కలపడం వల్ల మానసిక సమస్యలు అన్ని కూడా క్లియర్ అయి ప్రశాంతంగా ఉంటారు. ఈ మహా కుంభమేళా నీటిలో స్నానం మాత్రమే ఆచరించకుండా.. ఇంటికి తీసుకొచ్చి చల్లితే పాపాలు అన్ని కూడా తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు.

# డ్రైనేజి సమస్య ను పరిష్కారించాలి - గణేష్ ముదిరాజ్



**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి జనవరి 27:** శేరిలింగంపల్లి నియోజకవర్గ మియాపూర్ డివిజన్ లోని మక్తా గ్రామం లో గత కొంత కాలంగా డ్రైనేజీ నీరు పొంగి పొర్లుతుందని ఈ సమస్య ను త్వరగా పరిష్కరించాలని మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు. సోమవారం రోజు బిజెపి నాయకులతో కలిసి సమస్య ఉన్న ప్రాంతం లో పర్యటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ఈ విషయం పలు మార్లు అధికారులు, పాలకుల ద్రుష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని డ్రైనేజీ పొంగడం వల్ల మురికి కంపు తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మురికి నీటి ప్రవాహం తో దోమలు, ఈగలు వ్యాప్తి చెంది రోగాలకు కారణాలు అవుతున్నాయని డ్రైనేజీ నీరు పొంగడం అధికారులకు గాని, పాలకులకు గాని కన్పించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పాలకులు పట్టించుకోని సమస్య పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బిజెపి మియాపూర్ డివిజన్ డివిజన్ ప్రెసిడెంట్ ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, గంగారం మల్లేష్, కోంచ శివరాజ్ ముదిరాజ్, జాజేరావ్ శ్రీను, జే. రాము, హరి తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల పై

# యువతకు అవగాహనా సదస్సు







**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి జనవరి 27** హనుమకొండ జిల్లా కమలా పూర్ మండల కేంద్రంలో జాతీయ పొగాకు నియంత్రణా కార్యక్రమంలో భాగంగా ఎంజెపిటిబిసి గర్ల్స్ కమలా పూర్ లో డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులకు పొగాకు సంబంధించిన వస్తువులైన అంబర్, సిగరెట్, పాన్ మసాలాలు, గుట్కా వంటి ఉత్పత్తులకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. అలాగే డాక్టర్ అరుణ్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే పొగాకు కు సంబంధించిన ఉత్పత్తులకు దూరంగా ఉండాలని అలాగే ఎవరైనా వినియోగించిన వారికి మీ వంతుగా వీటి వల్ల జరిగే అనర్థాలు గురించి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామచందర్ మాట్లాడుతూ పొగాకు వల్ల వచ్చే అనేక రకాల క్యాన్సర్ గురించి , శ్వాసకోశ వ్యాధుల గురించి వివరించారు పొగాకు ఉత్పత్తులు వాడడం వల్ల ఆరోగ్యానికి ముప్పు అని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పొగాకు వాడడం నేరమని ప్రతి పాఠశాల వంద గజాల దూరంలో ఎలాంటి పొగాకు సంబంధించిన ఉత్పత్తులు అమ్మకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సౌజన్య, హెచ్ ఈ ఓ రవీందర్, హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్, సోషల్ వర్కర్ నరేష్, ఎఎన్ఎం సంపూర్ణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## 15 గంటల్లో దొంగతనం కేసులు ఛేదించిన పేట్ బషీరాబాద్ పోలీసులు



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 27:** పేట్ బషీరాబాద్ కార్యాలయంలో డీసీపీ కోటిరెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్ లో తెలిపిన వివరాల ప్రకారం నిన్న సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో వెలగపూడి భవాని శంకర్ లక్ష్మీ నగర్ కాలనీ కొంపల్లి లో నివాసముండే తన ఇంట్లో 52 లక్షల 50 వేలు దొంగతనం జరిగిందని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం జరిగిందని ఫిర్యాదు చేశారని ఫిర్యాదు తీసుకున్న పేట్ బషీరాబాద్ పోలీసులు సిసి ఫుటేజ్ ఆధారంతో ఈరోజు నిందితుడు ఆనంద్ తన సొంత ఊరు మెదక్ లో అదుపులోకి తీసుకోవడం జరిగిందని నిందితుడిని విచారించగా తాను 24 వ తారీఖు డబ్బులు తీసినట్టు తెలిపాడు. 52,5000 లక్షలు 9,00,000 ఖర్చు గాక మిగతా 43,00000 స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ దొంగతనం కేసును పదిహేను గంటల్లో ఛేదించిన పేట్ బషీరాబాద్ పోలీసులకు రివార్డులు అందజేశారు. నిందితున్ని అదుపులోకి తీసుకొని రేపు కోర్టులో ప్రవేశపెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి కోటిరెడ్డి, అడిషనల్ డీసీపీ పురుషోత్తం ఏసిపి మేడ్చల్ శ్రీనివాస్ రెడ్డి, పేట్ బషీరాబాద్ సీఐ, డి ఐ దుండిగల్ సతీష్ రెడ్డి, బషీరాబాద్ పోలీసులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఎస్జిఎఫ్ సాఫ్ట్ బాల్ పోటీలకు గోవిందారం పాఠశాల విద్యార్థులు ఎంపిక



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 27:** భీమారం మండలంలోని గోవిందారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన సి హెచ్ నాగమణి , బి జశ్వంత్ సి హెచ్ విఘ్నేష్ లు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ లక్ష్మి రామ్ నాయక్ ప్రకటించారు. ఎంపికైన విద్యార్థులు మెదక్ జిల్లాలో పాల్గొంటారని వ్యాయమ ఉపాధ్యాయుడు ప్రశాంత్ తెలిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆష్ఫాక్ హుస్సేన్ ఉపాధ్యాయ బృందం అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కవిత శోభన్ లతో పాటు గ్రామ ప్రజలు ఎంపికైన విద్యార్థులను అభినందించారు

## గూడూరు- అంబాల

# రహదారి మధ్యలో ఘోర రోడ్డు ప్రమాదం





**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి జనవరి 27:** హనుమకొండ జిల్లా కమలా పూర్ మండల పరిధిలో గల గూడూరు-అంబాల రహదారి మధ్యలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చింతగట్టు మునిపల్లి గ్రామానికి చెందిన సుమారు 20 మందికిపైగా మహిళలు వంగపల్లి గ్రామంలో కూలి పనులకు వచ్చి మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో పనులు ముగించుకొని తిరిగి వెళుతుండగా గూడూరు-అంబాల మార్గమధ్యలో ఎదురుగా వస్తున్న హనుమకొండ నుండి కమలా పూర్ వచ్చే ఆర్టీసీ బస్సును ట్రాలీ ఆటో అతివేగంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సుమారు పది మందికి పైగా మహిళలకు తీవ్ర గాయాలతో పాటుగా మిగతా వారికి కూడా గాయాలయ్యాయి. ట్రాలీ ఆటో నడిపే డ్రైవర్ కు కూడా తీవ్ర గాయాలు అవ్వడంతో అందరిని అంబులెన్స్ లో వరంగల్ ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని సీఐ ఈ హరికృష్ణ తెలిపారు

# పెబ్బేర్ మున్సిపల్ కేంద్రంలో నీటి ఎద్దడిని తీర్చండి

**బీసీ పొలిటికల్ జెసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్**



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండలం ప్రతినిధి జనవరి 27:** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని 11 వ వార్డు, 12 వ వార్డు లలో రోడ్డు పని చేస్తుండగా నీటి పైపులు తెగిపోవడంతో నీటి ఎద్దడి ఏర్పడిందని సత్వరమే వాటికి మరమ్మతులు చేయాలని బిసి పొలిటికల్ చేసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్ అన్నారు. ఈ రెండు వార్డులకు సంబంధించిన ప్రజానీకం నీళ్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని, ఈ నెల 30 తేదీన చౌడమ్మ పండుగ ఉన్నందున వార్డుల ప్రజలు వారి బంధువులను తమ ఇళ్లకు పిలుచుకో డానికి కూడా చాలా ఇబ్బందిగా ఉందని ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపల్ కమిషనర్ స్పందించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యపై త్వరలో కలెక్టర్ దృష్టికి తీసుకుపోతునట్లు వివరించారు.

## ఘనంగా 76 వ గణతంత్ర వేడుకలు



**షణ్ముఖ వెలుగు కేతన పల్లి మున్సిపాలిటీ ప్రతినిధి జనవరి 26** మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీ 9 వ వార్డు తిమ్మాపూర్ ఆర్ ఆర్ నగర్ కాలనీలో 76వ ఘనతంత్ర వేడుకల సంబురాలు అంబరన్నాంటాయి. కాలనీ వాసులు అందరు కలసి కూడలి లో మువ్వన్నెల జెండాను ఎగురవేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మందల రాజిరెడ్డి కార్యదర్శి కృష్ణమూర్తి, కౌన్సిలర్ పరిపెల్లి తిరుపతి కాలనీ వాసులు మహిళ మణులు పాల్గొన్నారు.

## చిర్ర గూడూరు గ్రామానికి చెందిన చౌగాని యాదగిరి అనే వ్యక్తి అదృశ్యం



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి డిసెంబర్ 27:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన చౌగాని యాదగిరి తండ్రి రామయ్య (55) అనే వ్యక్తి అదృశ్యమైనట్లు అడ్డ గూడూరు ఎస్సై డి నాగరాజ్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 26 న కుటుంబ సభ్యులకు తెలియకుండా ఇంటి వద్ద నుంచి బయలుదేరి వెళ్లాడని తెలిపారు. చౌళ్ల రామారం గోదాం దగ్గర మోత్కూర్ వైపు వెళ్లే ఆటో ఎక్కి నట్లుగా చూడడం జరిగిందని స్థానికులు తెలిపారు. అప్పటి నుంచి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు అడ్డ గూడూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని అతను కనిపించినట్లయితే 8712662511 అనే ఫోన్ నెంబర్ కు సమాచారం ఇవ్వాల్సిందిగా అడ్డ గూడూరు ఎస్సై డి నాగరాజు తెలిపారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**... పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్**



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 27:** పిఆర్టియు టిజి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పిలుపు మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ పిఆర్టియు ఆలేరు మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పిఆర్టియు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సిపిఎస్ విధానం రద్దు అయ్యేంత వరకు పిఆర్టియు సంఘం ఉద్యమిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు మాదాని జోసెఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బుషెపాక రాములు ఆకుల వేణుగోపాల్ సత్యనారాయణ రెడ్డి పూల నాగయ్య చామల శ్రీధర్ లక్ష్మణ్ సైదులు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే - కెమిడి సిద్దేశ్వర్




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 27:** కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విసుగు చెందారని రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని బిఆర్ఎస్వి నాయకులు కెమిడి సిద్దేశ్వర్ అన్నారు. తెలంగాణ భవన్ లో సోమవారం బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిద్దేశ్వర్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ బలోపేతమే లక్ష్యంగా బిఆర్ఎస్వీ పనిచేస్తుందని ఈ సందర్భంగా సిద్దేశ్వర్ తెలిపారు.

## పిఆర్ఓ ఆదిమూలం సురేష్ కు జర్నలిస్టుల ఘన సన్మానం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 27:** ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వ్యక్తిగత పిఆర్ఓ ఆదిమూలం సురేష్ ను ఆలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టులు శాలువాతో సోమవారం ఘనంగా సన్మానించారు. జర్నలిస్టుగా ఆదిమూలం సురేష్ గతంలో అనేక సేవలందించారు. తోటి జర్నలిస్టుగా ఉంటూ ప్రస్తుతం పిఆర్ఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆదిమూలం సురేష్ ను జర్నలిస్టులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు యేలుగల కుమారస్వామి ఆరె భాను ప్రసాద్ గుండు మహేందర్ సీస సాయి కొరుటూరు ఉపేందర్ కూళ్ళ సిద్ధులు సిరిగిరి స్వామి బోడ నరేష్ గుండు మధు జూకంటి బీరప్ప మంచన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు సర్వేయర్ ప్రాణం తీసిన గుర్తు తెలియని వాహనం



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 27:** గుర్తు తెలియని వాహనం ఢీ కొని ప్రైవేటు సర్వేయర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం మధ్యాహ్నం కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారి పై మందాడి పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మందాడిపల్లి గ్రామానికి చెందిన మామిడాల రవీందర్ రెడ్డి( 50) అనే వ్యక్తి హుజురాబాద్ వెళ్లి గ్రామానికి తిరిగి వస్తున్నాడు. మందాడి పల్లె గ్రామానికి ద్విచక్ర వాహనం పై రోడ్డు దాటుతున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్ళింది. ఈ ప్రమాదంలో మామిడాల రవీందర్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ప్రైవేట్ గా భూములు కొలిచే సర్వేయర్ అని గ్రామస్థులు పేర్కొన్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు రోడ్డు ప్రమాదానికి సంబంధించి ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది

## రంగాపురం కృష్ణానది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఏడు ట్రాక్టర్ల పై కేసు నమోదు




**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండలం ప్రతినిధి జనవరి 27:** పెబ్బేరు మండలం రంగాపురం కృష్ణానది నుంచి అక్రమంగా ఇసుక అక్రమ రవాణా కొద్దీ రోజుల నుంచి చేస్తున్నట్లుగా సమాచారం మేరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కృష్ణానది నుంచి అక్రమంగా తరలిస్తున్న ఏడు ఇసుక ట్రాక్టర్లను సోమవారం పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి పట్టుకున్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం...పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ శివారులోని కృష్ణానది నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న 1)ముచ్చర్ల బీసన్న టిఎస్ 32 టి 6008, 2.)బొగ్గు దామోదర్ టి ఎస్ 32 టి 8852,3.)బొగ్గు మల్లేష్ టిఎస్32టి4478, 4.)నరేందర్ రెడ్డి టిఎస్32ఎ1220 ,5)యాదగిరి టి ఎస్ 06ఈసి4275, 6).ప్రకాష్ టిజి 32టి1253, 7.)ద్యావర్ల గణేష్ టిఎస్ 31 బి 6551 లకు, చెందిన ట్రాక్టర్ లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసునమోదు చేసినట్లు తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉచిత ఇసుక అనేది నిర్దేశించిన ప్రాంతంలోనే తీసుకెళ్లాలని ఎక్కడ పడితే అక్కడ నుంచి ఇసుక తరలించరాదని హెచ్చరించారు

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తహశీల్దారు కు వినతి పత్రం అందజేత





**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం మండలం ప్రతినిధి జనవరి 27:** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఉద్యోగ ఉపాధ్యాయుల సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పిఆర్టియు టిఎస్ శ్రీరంగాపూరం మండల అధ్యక్షులు వసంతపురం రాజు,ప్రధాన కార్యదర్శి విష్ణు వర్ధన్ నాయుడు ఆధ్వర్యంలో తహశీల్దార్ మురళీ కృష్ణ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శివశంకర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జయంత్ రెడ్డి,మండల అసోసియేట్ అధ్యక్షులు కృష్ణమూర్తి,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ వెంకటస్వామి గుండెపోటు తో మృతి



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం మండలం ప్రతినిధి జనవరి 27:** శ్రీరంగాపూరం మండల కేంద్రానికి చెందిన మాజీ బిజెపి మండల అధ్యక్షుడు,ప్రస్తుత జిల్లా కౌన్సిల్ మెంబర్ గొడుగు వెంకటస్వామి ఆదివారం రాత్రి గుండెపోటుతో మరణించారు .వెంకటస్వామి మృతితో రాష్ట్ర,జిల్లా బిజెపి నాయకులు స్వగృహం శ్రీరంగాపురం చేరుకొని భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షుడు నారాయణ,రాష్ట్ర నాయకులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి, అయ్యవారి ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,తాలూకా కన్వీనర్ శ్రీనివాసులు గౌడ్,జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, అధికార ప్రతినిధి పెద్ది రాజు,జిల్లా ఉపాధ్యక్షులు వేమారెడ్డి,రాష్ట్ర యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కదిరే మధు,వివిధ మండలాల బిజెపి అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూపిఎస్ ను వ్యతిరేకిస్తూ భీమారం ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 27:** కేంద్ర ప్రభుత్వం సిపిఎస్ కు బదులుగా యుపిఎస్ ను ప్రవేశ పెట్టడాన్ని (గెజిట్ విడుదల చేసింది) వ్యతిరేకిస్తూ పి ఆర్ టి యూ రాష్ట్ర కార్యదర్శి రాజేందర్ రావు ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్ లో చేరవద్దని, ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన విధంగా ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఒపిఎస్ ఇవ్వాలని భీమారం మండల తహశీల్దార్ గోలి రవి కిరణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో పిఆర్ టి యూ రాష్ట్ర కార్యదర్శి రాజేందర్ రావు, భీమారం మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ లతో పాటు శ్రీ భూమయ్య, ప్రశాంత్, శ్రీనివాస్ తదిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి

# నాలా లో మూడు నెలల పసికందు మృత దేహం

**తల్లి అనారోగ్యం సమస్య అని తేల్చిన జీడిమెట్ల పోలీసులు**



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 27:** తల్లిదండ్రుల నిర్లక్ష్యమా లేక అనారోగ్య సమస్య వలననా తెలియదు కానీ మూడు నెలల చిన్నారి మృతదేహాన్ని స్థానికులు నాలాలో గుర్తించారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గంపల బస్తీ నాలాలో మూడు నెలల పసికందు మృత దేహం కల కలం రేపింది. ఈ మేరకు సమాచారం అందుకున్న జీడిమెట్ల పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నాల కు సమీపంలో ఉన్న భవనం పైప్ లైన్ నుండి పసికందు మృతదేహం వచ్చినట్లు అనుమానం వ్యక్తం చేసిన పోలీసులు పసికందు తల్లి దండ్రులను దర్యాప్తు లో గుర్తించారు. 35 సంవత్సరాల మహిళ నిన్న రాత్రి వాష్ రూమ్ కి వెళ్తున్న క్రమంలో రక్త స్రావం జరిగిందని,ఆమె గత మూడు నెలలుగా నెలసరి రాకపోవడం వల్ల నిన్న బ్లీడింగ్ అయిందని పీరియడ్స్ కోసం వచ్చిన బ్లీడింగ్ అని అనుకుని భ్రమ పడిందని ఆ బేబిని ఆ మదర్ ను హాస్పిటల్ తీసుకెళ్లి విచారించగా ఆమెకు గతంలో ముగ్గురు పిల్లలు ఉన్నారని ఇద్దరు అబ్బాయిలు ఒక అమ్మాయి ఇప్పుడు కూడా ప్రెగ్నెన్సీ రావడం ఆ బేబీ గ్రోత్ సరిగా లేకపోవడం. గతంలో జరిగిన మూడు సాధారణ కాన్పులు కావడం వలన యాక్సిడెంట్స్ గా ఆమె యూట్రస్ట్ నుండి జారిపోయి పడినట్లుగా నిర్ధారించడం జరిగిందని జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత ఆ ఒక్క పిండాన్ని ఆ తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని పోలీసులు తెలిపారు.

## పదవితో సంబంధం లేకుండా ప్రజలకు సేవ చేయాలి ఎమ్మెల్యే కెపి. వివేకానంద్





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 27:** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇటీవల పదవీ కాలం పూర్తి చేసుకున్న నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనకు పదవులు అడ్డు కావని, పదవులతో సంబంధం లేకుండా నాయకులు ప్రజల్లో తిరిగినప్పుడే రాజకీయంగా భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్న బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్ లను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నిజాంపేట్ కార్పొరేషన్ అభివృద్ధికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెచ్చించిన నిధులు, చేసిన సంక్షేమం గురించి వారు మాట్లాడుతూ...ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సహాయ, సహకారాలతో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, పదవులు ఉన్నా లేకున్నా ప్రజల కోసమే పని చేస్తామని అన్నారు. తమ రాజకీయ గురువు అయిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కు జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రజిత రవికాంత్, రవి కిరణ్, గాజుల సుజాత, ఆగం రాజు, కాసాని సుధాకర్ ముదిరాజ్, పైడి మాధవి, రాఘవేంద్ర రావు, బొర్రా దేవి చందు ముదిరాజ్, కో ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, సయ్యద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఔటర్ రింగ్ రోడ్డు కల్వర్టు కింద,

# హత్య - కేసు ఛేదించిన మేడ్చల్ పోలీసులు






**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 27:** ఔటర్ రింగ్ రోడ్ కల్వర్టు కింద లభించిన గుర్తు తెలియని మహిళ మృతదేహం కేసును పోలీసులు ఛేధించారు. హత్య చేసిన నిందితుడిని అరెస్టు చేశారు. 24 వ తేదీన మేడ్చల్ మునీరాబాద్ గ్రామ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు బైపాస్ అండర్ బ్రిడ్జి కింద దారుణ హత్యకు గురైన మహిళ ఎవరో పోలీసులు గుర్తించారు. కేసు విచారణలో భాగంగా నాలుగు బృందాలతో స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలు ను పరిశీలించి పలు రకాల క్లూస్ సాధించి మృతురాలిని గుర్తించారు. హత్యకు గురైన మహిళ బోధన్ కు చెందిన శివానంద గా గుర్తించారు. ఆమెకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆమె చేతిలో పచ్చబొట్లు గా ఉన్నవి పిల్లల పేర్లుగా గుర్తించినట్లు గా తెలుస్తోంది. వివాహేతర బంధం పెట్టుకున్న వ్యక్తితో ఏకాంతంగా గడపడానికి వెళ్లిన శివానంద. బతుకుదెరువు కోసం హైదరాబాద్ వచ్చిన శివానంద ఇళ్ళల్లో పనులు చేస్తూ ఉపాధి పొందుతోంది. ఆమెకు ఇటీవలి కాలంలో హన్మకొండ జిల్లా కమలా పూర్ గ్రామానికి చెందిన షేక్ ఇమామ్ తో పరిచయం ఏర్పడింది. వీరిద్దరూ కలిసి 24 వ తేదీన మేడ్చల్ వచ్చినట్లు గుర్తించిన పోలీసులు.. వారు ఎక్కడెక్కడి కి వెళ్లారో ఆరా తీశారు. ఆ తర్వాత ఔటర్ రింగ్ రోడ్డు కల్వర్టు కిందకు వెళ్లారు. జన సంచారం దాదాపుగా ఉండని ఆ ప్రాంతంలో వారిద్దరూ ఏకంగా గడిపారు. నిర్మానుష్య ప్రదేశంలో గొడవ పడటంతో శివానంద ను బండరాయితో మోది చంపేసిన ఇమామ్ అయితే ఆ సమయంలోనే వారి మధ్య గొడవ జరగడంతో ఇమామ్ శివానంద ను కొట్టి చంపాడని తర్వాత ఎవరైనా గుర్తు పడతారేమోనన్న భయంతో పెట్రోల్ పోసి నిప్పంటించి నట్లుగా అనుమానిస్తున్నారు. తర్వాత సైలెంట్ గా తన పని తాను చేసుకుంటున్నాడు. పోలీసులు సీసీ పుటేజీల ద్వారా గుర్తించి అతను మేడ్చల్ లోనే ఉన్నట్లుగా తెలుసుకుని అదుపులోకి తీసుకున్నారు. అసలేం జరిగిందో మొత్తం ఆరా తీస్తున్నారు. హత్య చేసి పెట్రోల్ పోసి కాల్చి వేయడంతో హతురాలు ఎవరో గుర్తించడం కూడా కష్టంగా మారింది. అయితే సవాల్ గా తీసుకుని కేసును ఛేదించిన పోలీసులు నిర్మానుష్య ప్రాంతాల్లో ఏకాంతంగా గడపడానికి వెళ్తున్న జంటలు అత్యధికం వివాహేతర బంధాలు పెట్టుకున్న వారే ఈ కారణంగా వారి మధ్య ఏదైనా వివాదం వస్తే.. అక్కడే ఘోరాలకు పాల్పడుతున్నారు.ఇలాంటి నేరాలు ఇటీవలి కాలంలో పెరిగిపోయాయి. దీంతో ఔటర్ రింగ్ రోడ్డు కల్వర్టు ల కింద సరైన భద్రతా చర్యలు చేపట్టాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. అక్కడే అసాంఘిక శక్తులు ఉండటంతో సామాన్యులు ఎవరైనా అటు వైపు వెళ్తే ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి.


# అనూష్ నెయ్యిలో ఎటువంటి హానికర పదార్థాలు లేవు


**– ఫుడ్ సేఫ్టీ అధికారుల క్లీన్ చీట్**


**ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు లోబడే నెయ్యి తయారీ !**

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి జనవరి 27** హుజురాబాద్ పట్టణంలో తయారయ్యే అనూష్ నెయ్యిలో కల్తీ లేదని తెలంగాణ ఫుడ్ సేఫ్టీ అధికారులు తేల్చి చెప్పారు.

హుజురాబాద్ లో తయారయ్యే అనూష్ నెయ్యి కేంద్రాన్ని ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇటీవల తనిఖీ చేసి శాంపిల్స్ తీసుకొని ల్యాబ్ కు పంపించారని నిర్వాహకుడు సోమవారం తెలిపారు. అన్ని పరీక్షల అనంతరం నెయ్యిలో ఎటువంటి హానికర పదార్థాలు లేవని, హానికర ఫుడ్ కలర్ వినియోగించలేదని, ఫుడ్ సెఫ్టీ నిబంధనలకు లోబడే నెయ్యి తయారీ జరుగుతున్నట్టు అధికారులు ధ్రువీకరించారు. ఈ సందర్భంగా అనూష్ నెయ్యి యజమాని నాగేశ్వర్ రావు











విలేకరులతో మాట్లాడుతూ.. గత ముప్పై సంవత్సరాలుగా వినియోగదారులకు నాణ్యమైన నెయ్యి అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి నిజాయితీగా నెయ్యి తయారు చేస్తూ వినియోగదారులకు సరసమైన ధరలలో విక్రయిస్తున్న అనూష్ నెయ్యిపై గిట్టని వారు దుష్ప్రచారం చేయడం తగదన్నారు. ఇంకోసారి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని నాగేశ్వరావు హెచ్చరించారు. ఇప్పటికైనా కొందరు తమ నెయ్యి పై దుష్ప్రచారం మానుకోవాలని నాగేశ్వరరావు హితవు పలికారు.

# గ్రీన్ వుడ్ పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన





**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ మండల ప్రతినిధి జనవరి 27:** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలపై గ్రీన్ వుడ్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు, మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల గురించి, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించిన కాటారం డిఎస్పి జి రామ్మోహన్ రెడ్డి మహాదేవ్ పూర్ సిఐ రామచంద్ర రావు భూపాలపల్లి మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ మహా దేవ్ పూర్ ఎస్సై పవన్ కుమార్ లు మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని చట్ట ప్రకారం నేరమని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కాటారం డిఎస్పి జి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ కారే ఆదేశాలతో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడుపవద్దని తెలిపారు. మరియు కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమే, వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ఇరువైపులా ఏర్పాటు చేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. వేగంగా వెళ్లే వాహనానికి, సాధారణ స్పీడ్ తో వెళ్లే వాహనానికి 15 నిమిషాలు మాత్రమే తేడా ఉంటుందని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రతా వారోత్సవాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రజల్లో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజు రోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీ గా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడుపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని సూచించారు. విద్యార్థులైన మీరు ఇట్టి రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల గురించి మీ తల్లిదండ్రులు తో చర్చించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన దొసిలి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 27:** భీమారం మండల కేంద్రంలో గత కొన్ని రోజుల క్రితం ఆరోగ్యం బాగా లేక ఆత్మహత్య చేసుకొని మరణించిన చెరుకూరి లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి బియ్యం నిత్యావసర సరుకులు అందజేసిన దొసిలి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి వెంట గ్రామ శాఖ అధ్యక్షులు బక్కూరి నరేష్,ముంజ కిషన్ తేలు నరేష్, చెక్క పల్లి సంజీవ్ చెక్కపల్లి శంకర్, బొమ్మెన ప్రశాంత్,పెద్దిరెడ్డి స్వామి,పతి గౌడ్ లు ఉన్నారు.

# మల్లాపూర్ ప్రీమియర్ లీగ్
# 3 వ సీజన్ ను ప్రారంభించిన సుజిత్ రావు

**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి జనవరి 27:** యువతలో క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో గత రెండు సంవత్సరాల కిందట ప్రారంభించిన మల్లాపూర్ ప్రీమియర్ లీగ్ ప్రస్తుతం మూడవ సీజన్ లోకి అడుగు పెట్టింది. ఈ సందర్భంగా సోమవారం రోజున మండల కేంద్రంలో జరిగే (ఎం పి ఎల్-3) మల్లాపూర్ ప్రీమియర్ లీగ్ - 3వ సీజన్ కు ముఖ్య అతిధి గా టీ పీసీసీ డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు హాజరై లీగ్ ని ప్రారంబించారు.అనంతరం క్రీడాకారుల జెర్సీ లను ఆవిష్కరించి అందించారు. తర్వాత క్రీజ్ లోకి వెళ్లి బ్యాటింగ్ చేస్తూ అక్కడ ఉన్నవారిని ఉత్సాహపరిచారు. నంతరం ఆయన మాట్లాడుతూ ఈ లీగ్ నిర్వహిస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇది యువకులకు, క్రికెట్ అభిమానుల్లో గల క్రీడా స్ఫూర్తి ని పెంపొందించడానికి ఒక మంచి వేదిక అని ఇలాంటి అవకాశాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీన్ని ఆదర్శంగా తీసుకొని రాబోయే రోజులలో పెద్ద ప్లాట్ ఫామ్ లో గేమ్స్ ఆడుతూ మరింత ముందుకు వెళ్లాలని, క్రీడాకారులందరు గొడవలకు తావు లేకుండా క్రీడ స్ఫూర్తితో ఆడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రీమియర్ లీగ్ చైర్మన్ మహబూబ్ ఖాన్, ఆర్గనైజేషన్ సభ్యులు కనుక సంజీవ్, రాజేందర్, రఫీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కిసాన్ సెల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల నర్సయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ, ఫిషర్ మెన్ మండల అధ్యక్షులు రొడ్డ రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి గంధం రాజేశం, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.







## అన్నా అని అంటే నేనున్నా అని అంటున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శీనన్న



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 27:** మేడి పల్లి మండలం తొంబర్రావుపేట గ్రామానికి చెందిన ప్రజలు మాకు ఈ అవసరం ఉంది అని చెప్పగానే క్షణం కూడా ఆలోచించకుండా ప్రజల సౌకర్యాలైన సీసీ రోడ్లు డ్రైనేజీ లకు సంబంధించిన పనుల మంజూరు చేసి నాయకులకు ప్రజలకు కార్యకర్తలకు వాటిని మరింత తొందరగా ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకు రావాలని కార్యకర్తలకు నాయకులకు సూచిస్తూ ఇరవై నాలుగు గంటల్లో ప్రతి గంట ప్రజల కోసమే ఆలోచిస్తామని ప్రజలకు ఏదైతే అవసరముందో దానిని కచ్చితంగా చేసి తీరుతామని అన్నారు. తొంబరావుపేట గ్రామంలో మూడు లక్షల విలువ గల సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకులు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు

## పరణాటి వెంకట ప్రసాద్ కూతురుని ఆశీర్వదించిన మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 27:** బోడుప్పల్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన పరణాటి వెంకట ప్రసాద్ కూతురు సారీ ఫంక్షన్ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ కార్పోరేటర్ గొల్లూరి అంజయ్య ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధు మిత్రులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న కేకే మహేందర్ రెడ్డి

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 27:** సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ఎఎంసీ చైర్మన్ షేక్ సాబేరా బేగం తెలిపారు. ఎల్లారెడ్డి పేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో 20 లక్షల రూపాయల తో నిర్మించనున్న సిసి రోడ్డు కు వారు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈజీఎస్ నిధులతో రైతులకు ఉపయోగపడే సిసి రోడ్డు ను బంద లింగంపల్లి నుండి మానేరు వాగు వరకు 20 లక్షల రూపాయలు మంజూరి చేయించిన కేకే మహేందర్ రెడ్డి కి వారు కృతజ్ఞతలు తెలిపారు గ్రామంలోని ప్రధాన రోడ్డు నుండి నల్ల పోచమ్మ ఆలయం వరకు 9 లక్షల రూపాయలతో సిసి రోడ్డు ను పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు గ్రామస్థులకు పిలుపునిచ్చారు. గ్రామంలో అవసరం ఉన్న చోట్ల బీటీ రోడ్లు మంజూరి చేయడానికి ఇంకా అభివృద్ధి పనులకు నిధులు ఇప్పించడానికి కేకే మహేందర్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని మరెన్నో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయుటకు మహేందర్ రెడ్డి సంసిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి అందరు నాయకులు కృషి చేయాలని, పార్టీలకు అతీతంగా అన్నదమ్ములవలే కలిసి ఉంటేనే అభివృద్ధి సాధ్యమని వారు అన్నారు.కేకే మహేందర్ రెడ్డి శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలువక పోయినా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నిధులు ఇప్పించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపురం మహేందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ నాయకులు బండారి బాల్ రెడ్డి నంది కిషన్ గంట బుచ్చ గౌడ్ చెన్ని బాబు, నిమ్మ నారాయణరెడ్డి, మోతే సుధాకర్,రెడ్డి ,మల్లారెడ్డి, లక్ష్మణ్, ఎస్కే సాదుల్లా , పరుశరాములు, మేతే మోహన్ రెడ్డి, మజీద్, హనుమాండ్ల లక్ష్మణ్ యాదవ్ దొమ్మాటి రాజు, బాబన్న , మెండె శ్రీనివాస్ యాదవ్, గ్రామ పంచాయితీ కార్యదర్శి, గ్రామస్థులు రైతులు పాల్గొన్నారు.

## వేమన సాక్షాత్తు దేవుడే
# అందుకే ఇక పై "వేమన భగవాన్" అని పిలుపు





**షణ్ముఖ వెలుగు మరిపెడ మండలం ప్రతినిధి జనవరి 27:** యోగి వేమన జయంతి (జనవరి 19) ను పురస్కరించుకుని వేమన పద్యాల లోని జ్ఞానం ఆవశ్యకత ప్రచారం త్రైత సిద్ధాంత ఆది కర్త, ఇందూ జ్ఞాన ప్రదాత శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన నిగూఢ తత్వార్థ బోధిని అనే గ్రంథం లో 110 వేమన పద్యాలకు ఆధ్యాత్మిక వివరం వ్రాశారు., వేమన దైవాంశ సంభూతుడు అని వేమన భగవాన్ అని గ్రంథం లో వ్రాశారు కనుక నేటి తరం నకు వేమన పద్యాల మరియు జ్ఞాన ఆవశ్యకత ఎంతైనా ఉంది అని త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఖమ్మం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణం, కాల్వ ఒడ్డు దగ్గర మంచి కంటి నగర్ ఏరియాలో గురువు వ్రాసిన వేమన గారి పద్య వివరణ కలిగిన "నిగూఢ తత్వార్థ బోధిని " గ్రంథం" త్రైత సిద్ధాంత భగవద్గీత" గ్రంథముల ప్రచారం జరిగింది వేమన పద్యం వేయి విధములు అర్థాలు అమరి ఉండవచ్చు కానీ శోధించి చూస్తే అంతా ఆత్మ జ్ఞానమే ఉంటుంది అని శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల ద్వారా తెలిసింది...సృష్టి లో అందరికీ వర్తించే లా వేమన తన పద్యాల లో దైవ జ్ఞానం ను ఉంచడమే కాక అప్పటి పరిస్థితికి తగినట్లు రెడ్డి కులం లో పుట్టిన వారందరికీ యోగి వేమన తన పద్యాలను ప్రాచుర్యం చేసే బాధ్యతను రెడ్ల కు అప్పగించడం జరిగింది కానీ దురదృష్ట వశాత్తూ సాక్షాత్తు దైవాంశ ఐన వేమన గానీ ఆయన యొక్క పద్యాలు గానీ ప్రజల్లో అంతగా వ్యాప్తి చెందలేక పోయెను...వేమన దేవుడు అని తెలుసుకోలేక పోయారు ఇక పై వేమన యొక్క జ్ఞానం అందరిలో గొప్పగా తీసుకు వెళ్లాలని సదుద్దేశం తో , పరమ భక్తి భావం తో ఈ ప్రచార కార్యక్రమం చేయడం జరిగింది కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- ఖమ్మం కమిటీ అధ్యక్షుడు సభ్యులు సత్యం విజయ, ఉమేశ్, శ్రీను, సాయి చరణ్,మమత, సుజాత, కవిత, అలేఖ్య, కల్పన, వినురాధ, ఉమ, ప్రహర్షిణి లు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కల్వకుంట్ల సుజిత్ రావు



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి జనవరి 27:** మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన తోకల తాతయ్య (50) కొన్ని రోజుల క్రితం మరణించగా సోమవారం రోజున టి పిసిసి డెలిగెడ్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కిసాన్ సెల్ రాష్ట్ర జాయింట్ వాకిటి సత్యం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి గంధం రాజేశం, విడిసి చైర్మన్ మహబూబ్ ఖాన్, ఏదులపురం నరేష్, గంగ పుత్ర సంఘం సభ్యులు తోకల రాజు, దుబాక రాము, బొల్లి భాస్కర్, తోకల శ్రీధర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీత సుద్దాల సుజాత కు ఘనంగా సన్మానం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి జనవరి 27:** మెట్ పల్లి మండలం జగ్గాసాగర్ లోని ప్రైమరీ హెల్త్ క్యాంప్ లో నర్సింగ్ గా పని చేస్తున్న సుద్దాల సుజాత ఉత్తమ అవార్డు సాధించి జగిత్యాల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా, సాయి శ్రీనివాస్ హాస్పిటల్ లో పనిచేసిన సందర్భంగా హాస్పిటల్ చైర్మన్ డా. బెజ్జారపు శ్రీనివాస్, హాస్పటల్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ స్టాఫ్ అవుట్ల లక్ష్మణ్, డా. హేమంత్ కుమార్, ప్రశాంత్, సాగర్, రాజు, శ్రీనివాస్, సుమంత్, మనిషా, నిత్య, దీపిక తదితరులు పాల్గొన్నారు.

## 76 వ గణతంత్ర దినోత్సవానికి హాజరైన జిహెచ్ఎంసి కార్పొరేటర్ ప్రభుదాస్

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు- బొల్లం జ్యోతి



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 27:** ఉప్పల్ నియోజకవర్గం మీర్ పేట్ హెచ్ బి కాలనీ ఫోర్త్ డివిజన్ లో గల కైలాస గిరి 30 ఫీట్ రోడ్డు లో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక జిహెచ్ఎంసి కార్పొరేటర్ ప్రభుదాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని ఔన్నత్యాన్ని తెలియజేశారు అంతేకాకుండా భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినాన్ని భారతీయులంతా సగర్వంగా స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు తో జరుపుకోవాలని మరియు అన్ని వర్గాల సామాజిక న్యాయం పెంపొందించే విధంగా రాజ్యాంగం రచించిన అంబేద్కర్ మరియు ముసాయిదా కమిటీ సభ్యులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ హెచ్ పి కాలనీ ఫోర్త్ డివిజన్ సీనియర్ నాయకులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మెట్ పల్లి సిఐని ఘనంగా సన్మానించిన నాయి బ్రాహ్మణులు





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి జనవరి 27:** కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికైన మెట్ పల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ నిరంజన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముత్యాల రమేష్ పగడాల మహేష్ చిట్యాల సత్యనారాయణ, పసునూరి ఆనంద్, కొదురుపాక నడిపి ముత్తయ్య , సమ్మెట గంగాధర్, రాచకొండ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా ప్రఫుల్ దేశాయ్ బాధ్యతలు స్వీకరణ





**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 27:** హుజురాబాద్ పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం హుజురాబాద్ బల్దియా ప్రత్యేక అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఆయన చైర్మన్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎస్ సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, ఇతర ఉద్యోగులు ప్రత్యేక అధికారికి పుష్ప గుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. త్వరలోనే అధికారులందరితో రివ్యూ మీటింగ్ నిర్వహించి ఏ ఏ అంశాలపై ఎలాంటి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందో చర్చించి పట్టణ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రత్యేక అధికారి ప్రఫుల్ దేశాయ్ తెలిపారు.

## మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సీఐ నిరంజన్ రెడ్డి కి ఘనంగా సన్మానం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి జనవరి 27:** మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికైన సందర్భంగా సోమవారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ లయన్స్ క్లబ్ సభ్యులు సీఐ నిరంజన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్, సెక్రెటరీ గుండా రాకేష్, క్యాషియర్ నాంపల్లి వేణు గోపాల్ ప్రోహర్ తుకారాం,శ్రీనివాస్, బొమ్మల శంకర్, వెలిమల శ్రీనివాసరావు ,లయన్స్ క్లబ్ సభ్యులు పలువురు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉద్యోగుల కు ఓల్డ్ పెన్షన్ స్కీమ్ వర్తింప చేయ్యాలి

తహశీల్దార్ కు వినతి పత్రం సమర్పించిన ఉద్యోగులు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జనవరి 27:** కేంద్ర ప్రభుత్వం సిపిఎస్ కు బదులుగా ప్రవేశపెట్టిన యునైటెడ్ పెన్షన్ స్కీమ్ గెజిట్ విడుదల చేసిందని దీనిని వ్యతిరేకిస్తూ పిఆర్ టియు తెలంగాణ రాష్ట్ర శాఖ ఆదేశానుసారం సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్ లో చేరవద్దని ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన విధంగా ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఓపియస్ ఇవ్వాలని మెట్ పల్లి మండలం తహశీల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అంద చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టి యు మెట్ పల్లి అధ్యక్షుడు బాలకిషన్ ప్రధాన కార్యదర్శులు జి గంగా ప్రసాద్, యూనియన్ మండల, జిల్లా, రాష్ట్ర బాధ్యులు యం గణేష్, ఎన్ అనూజ,నరేందర్,జగన్ మోహన్, సుధాకర్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కు

# శుభాకాంక్షలు తెలిపిన బంగారు దీపక్

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 27:** పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన మంద కృష్ణ మాదిగ కు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి మేడిపల్లి మండల అధ్యక్షుడు బంగారు దీపక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ దండోరా ' మాదిగ రిజర్వేషన్ పోరాట తేది 1994 జులై 7 న ఈదుమూడి గ్రామం.ప్రకాశం జిల్లా ఆంధ్ర ప్రదేశ్ లో 20 మంది యువకులతో ఏర్పడిన) ఎస్సి రిజర్వేషన్స్ ఎస్సి కులాల జనాభా నిష్పత్తి ప్రకారం విభజించి, దళితుల్లో అత్యధికంగా వెనుకబడిన కులాలకు న్యాయం చెయ్యాలనే డిమాండ్ తో దండోరా ఉద్యమం, ( మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి- ఎమ్మార్పీఎస్) మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ముందుకు వచ్చింది. అణగారిన కులాల ఆత్మగౌరవం, సమన్యాయం పంపిణి విలువల కేంద్రంగా బయలు దేరిన దండోరా ఉద్యమం అనతికాలంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బలమైన ఉద్యమ సంస్థగా ఎదిగి, అణగారిన కులాల గొంతుక గా నిలిచింది. ఒక ప్రవాహంగా ప్రజా క్షేత్రంలో దండోరా ఉద్యమం తెచ్చిన కొత్త చైతన్యంతో బడుగు బలహీన వర్గాల పేదల కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించడానికి ముఖ్య కారకుడు మంద కృష్ణ మాదిగ నే పింఛన్ ప్రదాత ఇలా అనేక ప్రజా ఉద్యమాలకు ఆదర్శంగా నిలిచింది. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రారంభించిన తర్వాతే మిగతా అన్ని కులాల్లో చైతన్యం కలిగి వారు కూడా సంఘాలు ఏర్పాటు చేయడం జరిగింది ఉదాహరణకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు వచ్చిన డోలు దెబ్బ, నంగరా భేరి, చాకిరేవు దెబ్బ, తుడుం దెబ్బ మొదలైన దళిత బహుజన కులాల ఆత్మ గౌరవం, హక్కుల పోరాటాలు దండోరా స్ఫూర్తితో వచ్చాయి. దండోరా ఉద్యమం తెచ్చిన కొత్త ప్రశ్నలు, పోరాట రూపాలు, విలువలు అప్పటికే నిర్మాణ మైన దళిత ఉద్యమ అవగాహనా పరిధిని తాత్వికంగా విస్తృత పరిచింది. ప్రభుత్వాలను సైతం దిగివచ్చే విధంగా నిర్మాణ మైన దండోరా ఉద్యమం ఇతర రాష్ట్రాలలో వచ్చిన మాంగ్ మహారాష్ట్ర అరుంధతిని తమిళనాడు మాదిగల కర్ణాటక ఎస్సి వర్గీకరణ ఉద్యమానికి చైతన్యాన్ని అందించింది. మొత్తానికి దేశంలో సరికొత్త చర్చను పెట్టి కుల నిర్మూలన. ఫులే- అంబేద్కర్ ఉద్యమాలు నేడు దళితుల్లో అత్యదికంగా వెనుకబడిన ఎస్సి కులాల అనుభవం, హక్కులు, వాటాల పునాదిగా నిర్మించిన గొప్ప వ్యక్తి మంద కృష్ణ మాదిగ ఇలాంటి వ్యక్తికి తన కష్టాన్ని గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించినందుకు దళితులు బడుగు బలహీన వర్గాల ప్రజలు మరియు మేధావులు అందరూ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు



## సామాజిక ఉద్యమాలకు

# తన జీవితాన్ని అంకితం చేసిన మందకృష్ణ

పద్మశ్రీ అవార్డును అందుకున్న కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

మహాజన్ సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఖానా పురం లక్ష్మణ్ మాదిగ

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 27:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణ మాదిగ తన జీవితాన్ని సామాజిక ఉద్యమాలకై అంకితం చేశాడని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ పేర్కొన్నారు, ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో మహాజన్ సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మహా జననేత మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు అందుకున్న శుభ సందర్భం గా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 30 ఏళ్ల ఉద్యమాన్ని 40 ఏళ్ల ప్రజా జీవితాన్ని కులమతాలకు అతీతంగా ప్రజలందరికి సేవ చేసిన మందకృష్ణ మాదిగ ను గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి యావత్తు మాదిగ జాతి తరపున కృతజ్ఞతలు తెలిపారు ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షులు ఖానా పురం లక్ష్మణ్ మాదిగ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్ రెడ్డి , ఎల్లారెడ్డి పేట మండల అధ్యక్షులు సోమారపు శరవందు మాదిగ ప్రధాన కార్యదర్శి బక్కి నర్సయ్య మాదిగ ముక్క శంకర్ మాదిగ అంతేర్పుల కనకరాజు, శనిగరం బాలరాజు, అంతర్పుల గోపాల్ ఊషి మోషి మాదిగ,అందే సామెల్ మాదిగ నేరెళ్ల శ్రీనివాస్ మాదిగ అంతేర్పుల తిరుపతి మాదిగ, దేవయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# ఖాతాల్లో రైతుభరోసా

-మొదటిపేజీ తరువాయి

గ్రామాల సంఖ్య కనపడుతుందని తుమ్మల స్పష్టం చేశారు. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయభరోసా నిధుల జమకూడా కొనసాగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా నిధులను జమచేస్తామని ఆయన స్పష్టం చేశారు. సాగుయోగ్యం కాని భూముల గుర్తింపు సర్వేకొనసాగుతుందని ఆయన వివరించారు. మార్చి 31లోపు లబ్ధిదారులందరికీ నిధుల జమ పూర్తిచేస్తామని తెలిపారు.

**రైతు భరోసా నిధులు ఏ జిల్లాకు ఎంత విడుదలయ్యాయంటే :**

ఆదిలాబాద్ జిల్లాలో 17 మండలాల్లోని 21 గ్రామాలకు చెందిన 6,411 మంది రైతుల బ్యాంకు భాగాల్లో రూ.14.49 కోట్లు జమ అయ్యాయి.

భద్రాద్రి కొత్తగూడం జిల్లాలో 23 మండలాల్లోని 25 గ్రామాలకు చెందిన 22,242 రైతులకు రూ. 39.07 కోట్లు జమ అయ్యాయి.

హన్మకొండ జిల్లాలో 12 మండలాల్లో 12 గ్రామాలకు చెందిన 12,545 రైతులకు రూ. 14.30 కోట్లు జమ అయ్యాయి.

జగిత్యాల జిల్లాలో 20 మండలాల్లో 20 గ్రామాలకు చెందిన 22,242 రైతులకు రూ. 39.07 కోట్లు జమ అయ్యాయి.

జనగామ జిల్లాలో 12 మండలాల్లోని 12 గ్రామాలకు చెందిన 12,320 రైతులకు రూ. 15.91 కోట్లు జమ అయ్యాయి.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 12 మండలాల్లోని 12 గ్రామాలకు చెందిన 7,073 రైతులకు రూ.8.67 కోట్లు జమ అయ్యాయి.

జోగులాంబ గద్వాల జిల్లాలో 13 మండలాల్లోని 13 గ్రామాలకు చెందిన 7,829 రైతులకు రూ. 12.47 కోట్లు జమ అయ్యాయి.

కామారెడ్డి జిల్లాలో 22 మండలాలోని 24 గ్రామాలకు చెందిన 9,062 రైతులకు రూ.8.35 కోట్లు జమ అయ్యాయి.

కరీంనగర్ జిల్లాలో 15 మండలాల్లోని 15 గ్రామాలకు చెందిన 14,226 రైతులకు రూ.15.96 కోట్లు జమ అయ్యాయి.



ఖమ్మం జిల్లాలో 21 మండలాల్లోని 21 గ్రామాలకు చెందిన 20,802 రైతులకు రూ.28.42 కోట్లు జమ అయ్యాయి.

కోమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 15 మండలాల్లోని 19 గ్రామాలకు చెందిన 4,344 రైతులకు రూ.8.62 కోట్లు జమ అయ్యాయి.

మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాల్లోని 19 గ్రామాలకు చెందిన 14,611 రైతులకు రూ.18.14 కోట్లు జమ అయ్యాయి.

మహబూబ్ నగర్ జిల్లాలో 16 మండలాల్లోని 16 గ్రామాలకు చెందిన 14,575 రైతులకు రూ. 17.27 కోట్లు జమ అయ్యాయి.

**జిల్లాల వారిగా విడుదలైన రైతుభరోసా నిధులు :**

మంచిర్యాల జిల్లాలో 16 మండలాల్లోని 17 గ్రామాలకు చెందిన 7,143 రైతులకు రూ.8.72 కోట్లు జమ అయ్యాయి.

మెదక్ జిల్లాలో 21 మండలాల్లోని 21 గ్రామాలకు చెందిన 14,833 రైతులకు రూ. 14.06 కోట్లు జమ అయ్యాయి.

మేడ్చల్ జిల్లాలో 5 మండలాల్లోని 5 గ్రామాలకు చెందిన 2,706 రైతులకు రూ.3.14 కోట్లు జమ అయ్యాయి.

ములుగు జిల్లాలో 9 మండలాల్లోని 9 గ్రామాలకు చెందిన 6,678 రైతులకు రూ.8.26 కోట్లు జమ అయ్యాయి.

నాగర్ కర్నూల్ జిల్లాలో 20 మండలాల్లోని 20 గ్రామాలకు చెందిన 16,806 రైతులకు రూ. 23.05 కోట్లు జమ అయ్యాయి.

నల్గొండ జిల్లాలో 31 మండలాల్లోని 31 గ్రామాలకు చెందిన 35,568 రైతులకు రూ.46.93 కోట్లు జమ అయ్యాయి.

నారాయణపేట జిల్లాలో 13 మండలాల్లోని 13 గ్రామాలకు చెందిన 9,348 రైతులకు రూ. 13.87 కోట్లు అయ్యాయి.

నిర్మల్ జిల్లాలో 18 మండలాల్లో 18 గ్రామాలకు చెందిన 7,912 రైతులకు రూ. 10.56 కోట్లు జమ అయ్యాయి.

నిజామాబాద్ జిల్లాలో 31 మండలాల్లోని 31 గ్రామాలకు చెందిన 35,568 రైతులకు రూ.46.93 కోట్లు జమ అయ్యాయి.

పెద్దపల్లి జిల్లాలో 13 మండలాల్లోని 13 గ్రామాలకు చెందిన 9,885 రైతులకు రూ. 10.14 కోట్లు జమ అయ్యాయి.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 12 మండలాల్లోని 12 గ్రామాలకు చెందిన 9,724 రైతులకు రూ. 12.26 కోట్లు జమ అయ్యాయి.

రంగారెడ్డి జిల్లాలో 21 మండలాల్లోని 21 గ్రామాలకు చెందిన 15,597 రైతులకు రూ.20.32 కోట్లు జమ అయ్యాయి.

సంగారెడ్డి జిల్లాలో 25 మండలాల్లోని 25 గ్రామాలకు చెందిన 19,933 రైతులకు రూ. 24.15 కోట్లు జమ చేశారు.

సిద్దిపేట జిల్లాలో 26 మండలాల్లోని 26 గ్రామాలకు చెందిన 31,170 రైతులకు రూ. 36.76 కోట్లు జమ అయ్యాయి.

సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లోని 23 గ్రామాలకు చెందిన 29,352 రైతులకు రూ. 37.84 కోట్లు జమ అయ్యాయి.

వికారాబాద్ జిల్లాలో 20 మండలాల్లోని 20 గ్రామాలకు చెందిన 8,609 రైతులకు రూ.11.18 కోట్లు జమ అయ్యాయి.

వనపర్తి జిల్లాలో 15 మండలాల్లోని 15 గ్రామాలకు చెందిన 9,441 రైతులకు రూ.12.25 కోట్లు జమ అయ్యాయి.

వరంగల్ జిల్లాలో 11 మండలాల్లోని 11 గ్రామాలకు చెందిన 11,386 రైతులకు రూ. 12.86 కోట్లు జమ అయ్యాయి.

యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల్లోని 17 గ్రామాలకు చెందిన 17,576 రైతులకు 26.95 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com